# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–2 తేదిః 15.9.2014.

జమ్మూ కాశ్మీర్‌లో వరదల వల్ల కనీసం మంచినీళ్లు కూడా లేని దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్న శ్రీనగర్ ప్రాంత వాసుల పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మరో సారి ఔదార్యం ప్రదర్శించారు. అక్కడికక్కడే నీటిని శుద్ధి చేసి మంచినీరు అందించేందుకు 50 మినరల్ వాటర్ మిషిన్లు పంపనున్నారు. ఇందులో భాగంగా మొదటి విడత మిషిన్లను బేగంపేట విమానాశ్రయం నుండి సి 130 ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో సోమవారం శ్రీనగర్‌కు పంపించారు. ఒక్కో మినరల్ వాటర్ మిషన్ ఖరీదు సుమారు రూ.5 లక్షల విలువ చేసే వాటి మొత్తం విలువ 2.5 కోట్ల రూపాయలు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్‌లో వరద సహాయ కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది అదనం.

---

సిపిఆర్ఓ టు సిఎం